APTEL/25/A2326

# ప్రజలకి చేరువ

సామాన్యుడి ఆయుధం



పంపుటి : 1 | సంచిక : 11 | ఒంగోలు | శనివారం 13-9-2025 | ఎడిటర్ : కుమార్ | పబ్లిషర్ : నరాల మురళీ | పేజీలు : 4 | వెల : రూ. 4/-

Ongole I Srikakulam I Vizianagarm I Visakhapatnam I Rajahmundry I Kakinada I Elugu I Vijayawada I Guntur I Kurnool I Kadapa I Chittore I Warangal I Srikakulam I Hyderabad I Mehabubanagar

### జాతుల ఘర్షణల తర్వాత మణిపూర్‌కు

## తొలిసారి ప్రధాని మోదీ

**మోదీ మణిపూర్ పర్యటనను స్వాగతించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ**




**న్యూఢిల్లీ, ప్రజలకు చేరువ ప్రతినిధి :** జాతుల మధ్య ఘర్షణలతో రావణకాష్టంలా మారిన ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో రేపు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటించనున్నారు. ఘర్షణలు ప్రారంభమై రెండున్నరేళ్లు పూర్తైనా మోదీ

మిగతా 2లో

### మెట్రో కనెక్టివిటీలో

## భారత్ అమెరికాను అధిగమిస్తుంది

**మోదీ మణిపూర్ పర్యటనను స్వాగతించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ**



**న్యూఢిల్లీ, ప్రజలకు చేరువ ప్రతినిధి :** మెట్రో రైలు కనెక్టివిటీలో భారత్ త్వరలో అమెరికాను అధి గమించి రెండో అతిపెద్ద దేశంగా అవతరిస్తుందని కేంద్ర గృహనిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తెలిపారు. మెట్రో రైలు

మిగతా 2లో

### 15 నుంచి నైరుతి

## రుతుపవనాల తిరోగమనం

**నైరుతి రుతుపవనాల తిరోగమనంపై కీలక అప్‌డేట్ ఇచ్చిన వాతవరణ శాఖ**



**న్యూఢిల్లీ, ప్రజలకు చేరువ ప్రతినిధి :** దేశంలో వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాముఖ్యంగా భావించే నైరుతి రుతుపవనాల తిరోగమనంపై భారత వాతవరణ శాఖ(ఐఎండీ) కీలక అప్డేట్ ఇచ్చింది. రుతుపవనాల తిరోగమనం సెప్టెంబర్ 15 నుంచి ప్రారంభమయ్యే

మిగతా 2లో

### జగన్ మెడికల్ కాలేజీలు కట్టకుండా

## కట్టేశామని చెబుతున్నారు

**జగన్‌పై సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు**

**తాము ప్రైవేట్ వారికి అప్పజెప్పడం లేదని పీపీపీ పద్ధతినే చేపడుతున్నామని స్పష్టం**



**అమరావతి, ప్రజలకు చేరువ ప్రతినిధి :** జగన్ మెడికల్ కాలేజీలు కట్టకుండా కట్టేశామని చెబుతున్నారని సీఎం చంద్రబాబు ఎద్దేవా చేశారు. తాము ప్రైవేట్ వారికి అప్పజెప్పడం లేదని పీపీపీ పద్ధతినే చేపడుతున్నామని స్పష్టం చేశారు. ఏ ఒక్కరికీ అన్యాయం జరగదని నిర్వహణ ప్రభుత్వానిదే అని తేల్చి చెప్పారు. వైద్య విద్యార్థులకు, వైద్య సేవలకు ఇబ్బంది రాకుండా చేసే బాధ్యత ప్రభుత్వానిదని అన్నారు. ఏదో బెదిరింపులు చేస్తే బెదిరిపోయే పరిస్థితి లేదని తెలిపారు. ఒకప్పుడు రాయలసీమలో 10 ఏళ్లల్లో 8 ఏళ్లు కరవు ఉండేదని వెల్లడించారు. దేశంలో ఇప్పటికీ అతి తక్కువ వర్షపాతం ఉన్న జిల్లా అనంతపురం కానీ నీళ్లను ఇవ్వడంతో అక్కడ పరిస్థితి మారిందని సీఎం వ్యాఖ్యానించారు. గోదావరి జిల్లాల కంటే అనంతపురం జిల్లానే జీఎస్డీపీలో అగ్రస్థానంలో ఉందని అన్నారు. హార్టీకల్చర్ సాగు వల్లే ఇది సాధ్యమైందని

మిగతా 2లో




**ఉభయ తెలుగు రాష్ట్రాల్లో యూరియా కొరత..**

**ఏటా సేమ్ సీన్ రిపీట్.. మోతాదుకు మించి వినియోగం !**

**అమరావతి, ప్రజలకు చేరువ ప్రతినిధి :** వ్యవసాయ సీజన్ వచ్చింది. యూరియా కరవొచ్చింది. ఏటా సేమ్ సీన్ రిపీట్ అవుతోంది. రైతుల్ని సతాయిస్తోంది. తెలంగాణలో అయితే కొన్ని చోట్ల ఉదయం నుంచే పడిగాపులు కాస్తే 2 బస్తాలు దొరకడం గగనంగా మారింది. సీఎం నుంచి కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి వరకు యూరియా కొరత ఉందని అంగీకరించారు. తెలంగాణ అటుంచితే మన రాష్ట్రం లోనూ కొన్ని చోట్ల యూరియా కరవు కలవరపెడుతూనే ఉంది. అసలు సాగు సీజన్ వస్తే చాలు రైతులకు ఎదురయ్యే సమస్యలో యూరియా ఫస్ట్ ఉంటోంది దేనికి? ఇంకోపక్క ఈ ఎరువు ఎక్కువ వాడితే వ్యవసాయానికి అరిష్టం అని కొందరు అంటున్నారు. బస్తాల్లో ఇచ్చే మామూలు ఎరువు కంటే బాటిళ్లలో ఇచ్చే లిక్విడ్ యూరియాను రైతులు ఎందుకు వద్దంటున్నారు? ప్రతి ఏటా యూరియా కొరత అనే మాట రిపీట్ కాకూడదు అంటే ఏం చేయాలి? దీనిలో ప్రభుత్వం పాత్ర ఏంటి? రైతులు ఏం చేయాలి? ఇదే అంశం పై నేటి ప్రతిధ్వని.

**యూరియాకు డిమాండే పెరిగిందా:** వ్యవసాయ సీజన్ వచ్చింది. యూరియా కరవొచ్చింది. ఏటా సేమ్ సీన్ రిపీట్ అవుతోంది. మీరు గమనించినంత వరకు తెలంగాణలో ఈ విషయంలో పరిస్థితికి కారణాలు ఏమైనా


మిగతా 2లో

### సచివాలయ సిబ్బంది

## సమయపాలన పాటించాలి

**మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్**





**ఒంగోలు, ప్రజలకి చేరువ ప్రతినిధి :** సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటించి విధులు బాధ్యాయుతంగా పని చేయాలని మునిసిపల్ కమీషనర్ పి. కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం పురపాలకసంఘం పరిధిలోని గార్లపేట రోడ్డు, కాశిరెడ్డి బజారు, పామూరు రోడ్డు సచివాలయాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సచివాలయాలకు వచ్చిన ప్రజలకు వారి సమస్యలు తెలుసుకుని సత్వరమే పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నైపుణ్యం గల నిరుద్యోగ యువతి, యువకులకు సర్వే వివరాలను తెలుసుకుని నూరుశాతం సర్వే పూర్తి చేయాలన్నారు. సిబ్బంది హాజరు పట్టి మూమెంట్ రిజిస్టర్లను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. సచివాలయం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. కమీషనర్ తో పాటు మేనేజర్ ఐ.ప్రసాద్, నోడల్ ఆఫీసర్లు ప్రదీప్, పూర్ణిమ, కొండయ్య, వెంటేష్, నాయబ్ రసూల్ సచివాలయాలను తనిఖీ చేశారు.

### ప్రతి ఇంటికి మంచి నీటిని అందించడమే

## కూటమి ప్రభుత్వం లక్ష్యం

**మంచినీటి పైప్ లైన్ కుళాయిలను ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి**




**కందుకూరు, ప్రజలకి చేరువ ప్రతినిధి :** కందుకూరు నియోజకవర్గంలో ప్రతి ఇంటికి మంచి త్రాగునీరు అందించే లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు పట్టణంలోని ప్రశాంతి థియేటర్ ఎదురు బజార్ లో నూతనంగా ఏర్పాటు చేసిన పైపులైను మరియు ఇంటింటికి మంచినీటి కుళాయిలను శుక్రవారం సాయంత్రం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావు అధికారులు పార్టీ నాయకులు మహిళలతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు ఆ ప్రాంతం మహిళలు తమకు మంచినీటి పైపులైను లేదని మంచినీటి కోసం చాలా ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. మంచినీటి కుళాయిలను ఏర్పాటు చేయవలసిందిగా కోరారని, ప్రాంత మహిళల కోరిక మేరకు నేడు మంచినీటి పైప్ లైన్ ఏర్పాటు చేసి ఇంటింటికి కుళాయిల ద్వారా మంచినీరు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత మహిళలు మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాల నుంచి మంచినీటి కోసం ఇబ్బందులు పడుతున్నామని మా కష్టం తెలుసుకొని మాకోసం మంచినీటి పైపు లైన్ ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే కి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలియజేశారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి ఆ ప్రాంత మహిళలు

మిగతా 2లో

ప్రజలకి చేరువ
సామాన్యుడి ఆయుధం

# సంపాదకీయం

## ఆధార్‌కు ఆమోదం

**బిహార్‌లో సమగ్ర ప్రత్యేక సవరణ (సర్)కు ఎన్నికల సంఘం ఉపక్రమించిన 77రోజుల తరువాత, ఓటర్ల జాబితాలో 65 లక్షల ఓట్లు తొలగించిన అనంతరం, చెల్లుబాటయ్యే ఒక గుర్తింపుగా ఆధార్‌ను పరిగణనలోకి తీసుకోవాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను ఎన్నికల సంఘం ఎట్టకేలకు, అయిష్టంగానే ఆమోదించింది. ఇకమీదట, ఆధార్‌ను కూడా ఓ ఆధారంగా స్వీకరించండి అంటూ బిహార్‌లో ఉన్న తన ఎన్నికల ప్రధానాధికారికి ఈసీ ఆదేశాలు జారీ చేసింది. మధ్యంతర ఉత్తర్వుల ద్వారా ఒక తీవ్ర సమస్యను సుప్రీంకోర్టు ఇలా పరిష్కరిస్తూనే ఆధార్ పౌరసత్వ ధ్రువీకరణ కాదన్న ఎన్నికల సంఘం వాదననే పునరుద్ఘాటించింది. అంతేకాదు, బిహార్ అక్రమవలసదారులకు నిలయం అంటూ ఎన్నికల సంఘం పదేపదే కోర్టును హెచ్చరిస్తూ వచ్చిన నేపథ్యంలో, ఒక పౌరుడి ఆధార్ అసలైనదో, నకిలీదో నిర్ధారించే అధికారాన్ని కూడా సుప్రీంకోర్టు ఎన్నికల సంఘానికే ఇచ్చింది. ఈ దేశంలో పుట్టిన ప్రతీవ్యక్తి ఉనికినీ, మనుగడను నిర్ధారిస్తున్న, ప్రతీ అవసరాన్నీ తీరుస్తున్న ఆధార్‌ను 'సర్'లో మాత్రం సర్వోన్నత న్యాయస్థానం పన్నెండో స్థానంలో ఉంచింది. ఒక వ్యక్తిని ఓటరు లిస్టులో చేర్చడానికీ లేదా తొలగించడానికి ఎన్నికలసంఘం గుర్తించిన ధ్రువీకరణ పత్రాల జాబితాలో ఆధార్ ఎట్టకేలకు అడుగున చేరింది. బిహార్‌లో దాదాపుగా ప్రజలందరి దగ్గరా ఉన్న ఒక గుర్తింపు పత్రాన్ని తాను గుర్తించేది లేదంటూ ఎన్నికల సంఘం తీవ్రంగా పోరాడింది. అభ్యంతరం ఏమిటంటూ సుప్రీంకోర్టు కూడా పలుమార్లు ప్రశ్నించింది. గుర్తించి తీరాల్సిందేనంటూ మొన్న విస్పష్టమైన ఆదేశాలు జారీచేసేలోగా కనీసం మూడుసార్లు న్యాయస్థానం ఆధార్‌ను చేర్చమంటూ ఈసీని కోరింది. ఒక లబ్ధిదారుగా ప్రయోజనాలు పొందడానికి అది పనికొస్తుందేమో కానీ, పౌరసత్వ ధ్రువీకరణ పత్రం కాబోదని ఈసీ వాదన. శాశ్వత నివాసం, కులం, పాస్‌పోర్టు సహా ఎన్నికల సంఘం ప్రకటించిన పదకొండు డాక్యుమెంట్లనూ పొందడానికి మూలాధారంగా ఉపకరిస్తున్న ఆధార్, ఓటుహక్కుకు ఎందుకు పనికిరాకుండా పోయిందన్నది అసలు ప్రశ్న. తాను స్వయంగా జారీచేసిన ఓటరు గుర్తింపు కార్డును కూడా ఎన్నికల సంఘం కాదంటూ వచ్చింది. జాబితాలో చేర్పులు జరగాలి కానీ, మూకుమ్మడి తొలగింపులు కాదు అంటూ ఒక దశలో న్యాయస్థానం చిరాకుపడి, ఆధార్, ఓటరు కార్డు విషయంలో మరింత ఒత్తిడి తీసుకువచ్చింది కూడా. 65లక్షల మంది ఓటర్లను తొలగించిన ముసాయిదాను బహిరంగపరచాలన్న కోర్టు సూచనను కూడా, ఇది ఉపకారం కంటే అపకారమే చేస్తుందంటూ ఎన్నికల సంఘం తిరస్కరించింది. అయితే, అభ్యంతరాలు తెలియచేయడానికి అప్పటివరకూ ఉన్న సెప్టెంబరు 1 గడువును పొడిగించడానికి మాత్రం ఒప్పుకుంది. చివరకు కోర్టు కూడా ఆధార్ చట్టం ప్రకారం అది సిటిజెన్‌షిప్ ప్రూఫ్ కాదంటూనే, ఐడీప్రూఫ్‌గా వాడవలసిందేనంటూ వివాదాన్ని ముగించింది. ఎన్నిసార్లు చెప్పినా వినని ఎన్నికల సంఘం కూడా అయిష్టంగానే సరేనంది. అక్రమ వలసదారులను జాబితాలో చేర్చాలని ఎవరూ కోరుకోరు, అంతమాత్రాన అసలుసిసలు పౌరులకు ఏదో ఒక డాక్యుమెంట్ లేదన్న కారణంగా అన్యాయం జరగకూడదు, అనర్హుడుగా మిగిలిపోకూడదు అంటూ సర్వోన్నత న్యాయస్థానం చేసిన వ్యాఖ్య ఎంతో ఉన్నతమైనది. ఇప్పటివరకూ ఓటరు జాబితాలో ఉంటూ, దశాబ్దాలుగా అనేక ప్రభుత్వాలను అధికారంలో కూచోబెట్టిన లక్షలాది ఓటర్ల పేర్లు ఈ సమూల ప్రక్షాళన కార్యక్రమంలో గల్లంతైన మాట నిజం. ఆధార్‌ను ఆమోదించాలన్న కోర్టు ఆదేశాలతో ఎంతోమందికి న్యాయం జరిగే అవకాశాలు ఇప్పుడు పెరిగాయి. ఇక, నకిలీ ఆధార్‌లు ఉంటాయనీ, వాటిని నిగ్గుతేల్చవచ్చునంటూ న్యాయస్థానమే అధికారాలు అప్పగించిన నేపథ్యంలో, ఏ మాత్రం తేడాపాడాలున్నా అధికారులకు కాదుపొమ్మనే అవకాశాలు కూడా మెండుగా ఉంటాయి. ప్రతీ 1500మంది స్థానంలో ఇప్పుడు 1200మందికి ఓ పోలింగ్‌బూత్ కేటాయిస్తున్నందున వాటిసంఖ్య 77వేల నుంచి 91వేలకు పెరిగిందనీ, బూత్‌లకు కొత్తనెంబర్లు వచ్చాయనీ, ఆధార్ ఆధారంగా తిరిగి జాబితాలో చేరాలనుకుంటున్నవారు కొత్త బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్‌వో)తో వ్యవహరించవలసి ఉంటుందని వార్తలు వింటున్నాం. అత్యధిక నిరక్షరాస్యత ఉన్న బిహార్‌లో మరో పదిహేనురోజుల్లోగా ఈ పనంతా ఎంత సవ్యంగా పూర్తవుతుందో తెలియదు. ఆధార్‌ను గుర్తించాలంటూ పోరాడుతున్నవారంతా అక్రమవలసదారుల పక్షాన ఉన్నట్టేనని కోర్టులో బలంగా వాదించిన ఎన్నికల సంఘం, సుప్రీం ఆదేశాలను ఎంత సమర్థంగా అమలు చేస్తుందో చూడాలి.**

(మొదటి పేజీ తరువాయి)

## తొలిసారి ప్రధాని మోదీ

అక్కడ పర్యటించకపోవడం తీవ్ర విమర్శలకు తావిచ్చిన వేళ ఆయన అక్కడ పర్యటించడం ప్రాధాన్యం సంతరించుకుంది. మోదీ పర్యటనపై చాలా రోజులుగా ప్రచారం జరుగుతున్నా ఇప్పటివరకు అధికారిక ప్రకటన రాలేదు. ఈ నేపథ్యంలో మీడియాతో మాట్లాడిన మణిపుర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పునీత్ కుమార్ గోయెల్ రేపు మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు ప్రధాని చురాచంద్‌పూర్‌లో ఘర్షణల్లో నిరాశ్రయులైన వారిని కలుసుకుంటారని తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 7వేల 3 వందల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేస్తారన్నారు. అనంతరం పీస్‌గ్రౌండ్‌లో మణిపుర్‌ను ఉద్దేశించి ప్రసంగిస్తారని వివరించారు. తర్వాత రాజధాని ఇంఫాల్ వెళ్లి అక్కడ 12 వందల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. మైతేయ్-కుకీ తెగల మధ్య జరిగిన ఘర్షణల్లో చురాచంద్‌పుర్ తీవ్రంగా నష్టపోయింది. 260 మందికి పైగా ఇక్కడ బలయ్యారు. వేలమంది నిరాశ్రయులయ్యారు. సెప్టెంబర్ 13-15 మధ్య మోదీ మిజోరాం, మణిపుర్, అసోం, పశ్చిమ బంగాల్, బిహార్‌లలో పర్యటిస్తారు.

మోదీ పర్యటనను స్వాగతించిన కాంగ్రెస్?

ఇదిలా ఉండగా మోదీ మణిపుర్ పర్యటనను కాంగ్రెస్ స్వాగతించింది. ఇప్పటికైనా మోదీ పర్యటించడం సంతోషించదగ్గ విషయమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. గుజరాత్?లోని? జునాగఢ్? పర్యటన సందర్భంగా రాహుల్? ఈ వ్యాఖ్యలు చేశారు. ఓ వైపు మోదీ టూర్?ను మెచ్చుకుంటూనే, మరోవైపు ఓటు చోరీ విషయంలో విమర్శలు గుప్పించారు. దేశంలో ప్రధాన సమస్య ఓటు చోరీ అని, హరియాణా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఆరోపించారు.

ఇది ప్రజలను అవమానించడమే!

మరోపక్క మోదీ పర్యటనను కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ విమర్శించారు. మోదీ మణిపుర్?లో కేవలం మూడు గంటలు మాత్రమే పర్యటిస్తున్నారని , అంత తొందరపాటు ప్రయాణం ద్వారా ఆయన ఏమి సాధించాలని ఆశిస్తున్నారో తెలియడం లేదని అన్నారు. ఈ పర్యటన 29 నెలలుగా తన కోసం ఎదురుచూసిన మణిపుర్? ప్రజలను అవమానించడమేనని పేర్కొన్నారు. మోదీ పర్యటన దృష్ట్యా మణిపుర్ ప్రభుత్వం భద్రతా చర్యలను కట్టుదిట్టం చేసింది. చురాచంద్‌పుర్ జిల్లాలో ఎయిర్?గన్‌లను నిషేధించింది. ప్రధాన ప్రాంతాలైన ఇంఫాల్?లోని దాదాపు 237 ఎకరాల కాంగ్లా కోట, చురాచంద్?పుర్?లోని పీస్? గ్రౌండ్? చుట్టూ రాష్ట్ర, కేంద్ర దళాలను పెద్ద సంఖ్యలో మోహరించింది. అధికారులు పలు చోట్ల క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు.

మోదీ పర్యటన రాష్ట్ర ప్రజల అదృష్టం

మణిపుర్?కు చెందిన రాజ్యసభ ఎంపీ లీషెంబా సనాజావోబా మోదీ మణిపుర్?లో పర్యటించడం రాష్ట్ర ప్రజల అదృష్టం అన్నారు. ఇలాంటి సమయంలో ఏ ప్రధాని కూడా రాష్ట్రాన్ని సందర్శించి ప్రజల మాట వినలేదన్నారు. మరోపక్క మోదీ పర్యటనను కుకీ-జో తెగ?లు స్వాగతించాయి. ఇదొక అరుదైన ఘట్టంగా అభివర్ణించాయి.

## భారత్ అమెరికాను అధిగమిస్తుంది

నెట్ వర్క్ పొడవులో చైనా, అమెరికా తర్వాత భారత్ ప్రస్తుతం మూడో స్థానంలో ఉందని పేర్కొన్నారు. కేరళలోని కొచ్చిలో కేరళ స్థానిక స్వపరిపాలన శాఖ (ఎల్ఎస్‌జీడీ) నిర్వహించిన అర్బన్ కాన్?క్లేవ్?లో ఖట్టర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో కేరళ సీఎం పినరయి విజయన్, పలువురు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.

**అమెరికాను దాటేయనున్న భారత్ : కేంద్రమంత్రి ఖట్టర్**

ప్రస్తుతం 1,065 కి.మీల విస్తీర్ణంలో 24 నగరాల్లో మెట్రో సేవలు పనిచేస్తున్నాయని మనోహర్ లాల్ ఖట్టర్ వెల్లడించారు. త్వరలో 1,400 కి.మీల మెట్రో నెట్ వర్క్ ఉన్న అమెరికాను భారత్ అధిగమిస్తుందని అభిప్రాయపడ్డారు. నిర్మాణంలో 955 కి.మీల మెట్రో ప్రాజెక్టులు ఉన్నాయన్నారు. మరో ఐదు ప్రాజెక్టులు పైప్ లైన్ దశలో ఉన్నాయని స్పష్టం చేశారు. 1960లలో 20 శాతంగా ఉన్న భారతదేశ పట్టణీకరణ రేటు, 2027 నాటికి 30 శాతానికి పెరుగుతుందని తెలిపారు. 2047 నాటికి భారత్ వందో స్వాతంత్ర దినోత్సవ వేడుకల జరుపుకునేనాటికి పట్టణీకరణ 50 శాతానికి చేరుకుంటుందని అంచనా వేశారు.

**స్వచ్ఛ భారత్ మిషన్‌పై ప్రశంసలు**

పట్టణాభివృద్ధిలో ఈ-మొబిలిటీ ఒక కీలకమైన అంశంగా ఉందని ఖట్టర్ అభిప్రాయపడ్డారు. 10,000 కొత్త బస్సులను ఆర్డర్ చేసినట్లు పేర్కొన్నారు. పట్టణీకరణ డ్రైవ్ కింద రోడ్డు అభివృద్ధిని కూడా చేపట్టనున్నట్లు వెల్లడించారు. అలాగే స్వచ్ఛ భారత్ మిషన్?ను కూడా ప్రశంసించారు. 'స్వచ్ఛ భారత్' మిషన్?లో అన్ని చిన్న, పెద్ద నగరాలు పరిశుభ్రత కోసం క్రమం తప్పకుండా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. "స్వచ్ఛ భారత్ మిషన్?లో భాగంగా కొన్ని నగరాలు పరిశుభ్రతలో తరచుగా అగ్రస్థానంలో ఉంటాయి. కాబట్టి మేము 'సూపర్ స్వచ్ఛ లీగ్'ను ప్రవేశపెట్టాలని నిర్ణయించుకున్నాం. స్థిరంగా అగ్రస్థానంలో ఉన్న నగరాలను అందులో చేర్చుతాం. అయితే క్రమం తప్పకుండా తక్కువ ర్యాంక్?లో ఉన్న నగరాల కోసం ప్రత్యేక లీగ్ ఏర్పాటు చేస్తాం. పౌర సంస్థలు పట్టణ ప్రాజెక్టుల కోసం కేంద్ర ప్రభుత్వ ఆదాయంపై మాత్రమే ఆధారపడకూడదు. వాటి ఆస్తులు, పన్ను ఆదాయం నుంచి వనరులను కూడా సమీకరించుకోవాలి." అని ఖట్టర్ వ్యాఖ్యానించారు.

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) అమలు కోసం కేంద్రం ఒక అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకోవాలని కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కేరళ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. పీఎంఏవై రెండో దశ కింద కేంద్రం 3 కోట్ల ఇళ్లను మంజూరు చేయాలనే లక్ష్యంగా పెట్టుకుందని వెల్లడించారు. ప్రజలకు సేవలను అందించడానికి పౌర సంస్థలు డిజిటల్ టెక్నాలజీని ఉపయోగించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇతర రాష్ట్రాలకు కేరళ అర్బన్ కాన్?క్లేవ్?ను ఒక నమూనాగా అభివర్ణించారు. కేరళ వేగవంతమైన పట్టణీకరణను చూస్తోందన్నారు.

"కేరళ మంత్రులు నాతో వేగవంతమైన రవాణా వ్యవస్థ గురించి మాట్లాడారు. వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్) సమర్పించమని నేను వారితో చెప్పాను. వారు అందించిన డీపీఆర్ పరిశీలించాక నిర్ణయం తీసుకుంటాం. స్థానిక, రాష్ట్ర, కేంద్ర పథకాల మధ్య తేడాను మనం గుర్తించకూడదు. అన్ని ప్రభుత్వాలు పట్టణ అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలి." అని కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ వ్యాఖ్యానించారు.

## రుతుపవనాల తిరోగమనం

అవకాశం ఉందని ఐఎండీ శుక్రవారం వెల్లడించింది. సాధారణంగా జూన్? 1న నైరుతి రుతుపవనాలు దేశంలోకి ప్రవేశిస్తాయి. మొదట కేరళలోకి ప్రవేశించిన ఈ రుతుపవనాలు జులై 8 నాటికి దేశమంతటా విస్తరించి వర్షాలు అందిస్తాయి. తిరిగి సెప్టెంబర్ 17 నాటికి వాయువ్య దిశగా తిరోగమనిస్తూ అక్టోబర్ 15 నాటికి పూర్తిగా నిష్క్రమిస్తాయి.

కానీ ఈ ఏడాది నైరుతి రుతుపవనాల సెప్టెంబర్ 15 నుంచే తిరోగమనానికి అనుకూల పరిస్థితులు ఉన్నాయని ఐఎండీ తెలిపింది. వాయువ్య దిశగా రాజస్థాన్ నుంచి తిరుగుముఖం పడతాయని పేర్కొంది. ఈ సంవత్సరం నైరుతి రుతుపవనాలు అంచనాల కంటే ముందుగా దేశంలోకి ప్రవేశించాయి. ఈ సంవత్సరం రుతుపవనాలు మే 24న కేరళలో ప్రవేశించాయి. 2009 తర్వాత రుతుపవనాలు అంచనాల కంటే ముందుగా రావడం ఇదే మొదటిసారి. 2009లో రుతుపవనాలు మే 23న ప్రవేశించాయి. జులై 8 సాధారణ తేదీకి తొమ్మిది రోజుల ముందే దేశ వ్యాప్తంగా విస్తరించాయి.

ఈసారి నైరుతి రుతుపవన కాలంలో దేశంలో 836.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఇది సాధారణ వర్షపాతం 772.5 మి.మీ. కంటే ఎనిమిది శాతం ఎక్కువ. జూన్ నంచి సెప్టెంబర్ కాలంలో 87 సెంటీమీటర్ల, దీర్ఘకాల సగటు వర్షపాతం కంటే 106 శాతం వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. 50 సంవత్సరాల సగటు వర్షపాతం 96 నుంచి 104 శాతం మధ్య నమోదైతే దానిని 'సాధారణం'గా పరిగణిస్తారు.

ఇప్పటికే మన దేశంలో సాగుభూమిలో 52శాతం వర్షంపైనే ఆధాపడి రైతులు పంటలు పండిస్తారు. మొత్తం వ్యవసాయ ఉత్పత్తిలో ఈ సాగు భూమి నుంచి ఏకంగా 40% దిగుబడి వస్తుంది. అందుకే భారత ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వంలో ఈ నైరుతి రుతు పవనాలు కీలక పాత్ర పోషిస్తాయి. దేశవ్యాప్తంగా తాగునీరు, విద్యుత్ ఉత్పత్తికి ముఖ్యమైన జలాశయాలను తిరిగి నింపడానికి ఈ రుతుపవనాలే ఆధారం. అంతేకాకుండా దేశ జీడీపీ తోడ్పాటుకు ఇది ఎంతో కీలకంగా ఉంది.

ఇదిలా ఉండగా, రానున్న నాలుగు పాటు తూర్పు, మధ్య భారత్?లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని గురువారం ఐఎండీ అంచనా వేసింది. సెప్టెంబర్ 16 వరకు బంగాల్, సిక్కిం, ఒడిశా, అరుణాచల్? ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, అసోం, మేఘాలయ రాష్ట్రాల్లోని భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. సెప్టెంబర్ 14 వరకు ఉత్తరప్రదేశ్, జమ్ముకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు, మరికొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని ఐఎండీ వెల్లడించింది. కర్ణాటక, తీర ఆంధ్రప్రదేశ్, యానం, తెలంగాణ, కేరళ, మహే ప్రాంతాల్లో రాబోయే ఐదు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిస్తాయని అంచనా వేసింది. అదే సమయంలో తీర ఆంధ్రప్రదేశ్, యానం, రాయలసీమ ప్రాంతాల్లో బలమైన ఉపరితల గాలులు వీచే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది.

## కట్టేశామని చెబుతున్నారు

గుర్తు చేసారు. నీళ్లు లేకపోయినా ఫర్వాలేదు రోడ్లు లేకపోయినా ఫర్వాలేదంటే మనం ఇక్కడే ఉంటామని అన్నారు. వృధా జలాలను మాత్రమే బనకచర్లకు వినియోగించుకుంటామని చెప్పారు. ఎంతో కష్టపడి రాష్ట్రానికి పెట్టుబడులు తెస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వం కూడా అదే తరహాలో ప్రాజెక్టులు చేపడుతోందని అన్నారు. చిన్న చిన్న విషయాల్లో ఆలోచనలతోనే ఆపేస్తే ఇక్కడితోనే ఆగిపోతామని తెలిపారు.

**భావితరాల కోసం ఆలోచించాలి:** సుస్థిరతకు, నాయకత్వానికి మారు పేరు భారతదేశమని సీఎం చంద్రబాబు వెల్లడించారు. విశాఖ, అమరావతి, విజయవాడ, తిరుపతి వంటి నగరాల అభివృద్ధిపై ఫోకస్ పెడుతున్నామని అన్నారు. సేవల రంగం ద్వారా ఎక్కువ గ్రోత్ సాధించేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అమరావతిలో ప్రారంభించిన ప్రతి పని రాబోయే 3 ఏళ్లలో పూర్తి అవుతుందని స్పష్టం చేశారు. రూ.50 వేల కోట్ల విలువైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని పూర్తి అయిన ఆ ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభిస్తారని తెలిపారు. సీఎంగా భావితరాల కోసం ఆలోచన చేయాలని అన్నారు. 4వ సారి కూడా కేంద్రంలో మోదీనే వస్తారని రాష్ట్రంలో కూడా కూటమి ప్రభుత్వమే వస్తుందని ఎలాంటి అనుమానాలు అక్కర్లేదని చెప్పారు. అమరాతిని అభివృద్ధి అనేది కంటిన్యూగా ఉంటుందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. అభివృద్ధిని కొంత మేరకే పరిమితం చేస్తే అమరావతి ఓ చిన్న మున్సిపాలిటీగా మిగిలిపోతుందని అన్నారు. హైదరాబాద్ తరహాలో అమరావతి కూడా మహానగరంగా మారుతుందని స్పష్టం చేశారు. గుంటూరు - విజయవాడ - తెనాలి కలిస్తేనే మహానగరంగా మారుతుందని అన్నారు. భూములిచ్చిన వారిని ఆదుకుంటామని విస్తరణ విషయంలోనూ ఏ మాత్రం ఇబ్బంది లేకుండా అభివృద్ధి చేస్తామని భరోసా ఇచ్చారు. ఇప్పుడు ఉండే భూమి ఇప్పటికే సరిపోతుందని అవసరమైన మేరకు రైతులతో మాట్లాడి అమరావతిని అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

## యూరియా పరిష్కారం ఏదయ?

రైతు సంఘం బాధ్యతల్లో భాగంగా మీరు నిత్యం వివిధ ప్రాంతాలకు వెళ్లి వస్తూ ఉంటారు. ఆంధ్రప్రదేశ్‌లో యూరియా సరఫరా, పంపిణీ బాగానే జరుగుతుంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో యూరియా కొరతకు అసలు కారణం ఏంటి? సరఫరా సమస్యా? ప్రణాళిక లోపమా? మీ పరిశీలన ఏమిటి? డిమాండ్ సప్లై పరంగా గణాంకాలను బట్టి చెప్పండి. గతేడాదితో పోలిస్తే ఈ సంవత్సరం యూరియాకు డిమాండ్ పెరిగిందా? లేదా అంచనా వేయడంలో ప్రభుత్వాల లెక్కలు ఏం చెబుతున్నాయి. కొరతనే అదనుగా చేసుకుని అధిక ధరలకు విక్రయించడం, బ్లాక్ మార్కెట్‌కు తరలించడం కూడా రైతుల యూరియా కష్టాలకు కారణమన్న విమర్శలు వస్తున్నాయి. దీన్లో అసలేం జరుగుతుంది? తెలంగాణ వరకు తీసుకుంటే ఏప్రిల్, మే నెలల్లో రావాల్సిన కోటా తగ్గడం వల్లనే సమస్య తీవ్రం అయిందని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. మోతాదుకు మించి యూరియా వినియోగం: ఎక్కడ తేడా వస్తోంది అసలు? దేశం మొత్తం మీద తీసుకుంటే యూరియా ఉత్పత్తి వినియోగం పరంగా అసలేంటి పరిస్థితి? మనం వాడే మొత్తంలో లోకల్ ప్రొడక్షన్ ఎంత? దిగుమతులెంత? అదేమైనా సమస్యకు కారణమా? మన రెండు రాష్ట్రాల్లో ఏ ఏ పంటలకు యూరియా ప్రధానంగా అవసరం? ఇదే సమయంలో దాని వాడకం మితిమీరుతోందన్న ఆందోళనలకు కారణాలు ఏమిటి? యూరియా విక్రయంపై ఫెర్టిలైజర్ డీలర్లు స్థాయిలోనూ సమస్య ఉందనే వార్తలు వస్తున్నాయి. అందుకు కారణాలేంటి? అది పరిష్కారమైనట్లేనా లేదా? కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డానే మాట్లాడుతూ తెలంగాణలో మోతాదు మించి యూరియా వినియోగిస్తున్నారని, తగ్గించుకోవాలన్నారు. మీ పరిశీలనేంటి? ఏం జరగాలి? రసాయనాల కొరత ఉంది. వాటి వల్ల నేలకు, పంటలకు కూడా హాని జరుగుతోంది. ఇవన్నీ నిజమే. అయితే ఆ విషయాలపై ప్రభుత్వాలు రైతుల్లో అవగాహన కలిగించగలుగుతున్నాయి. లిక్విడ్ యూరియానే తీసుకుంటే ఇదో చక్కని ప్రత్యమ్నాయం. కాస్ట్ ఎఫెక్టివ్ అంటున్నారు. నేటి ప్రతిధ్వని చర్చలో ప్రొ. అల్దాస్ జానయ్య, ఆచార్య జయశంకర్ వ్యవసాయ వర్సిటీ వీసీ, హైదరాబాద్నుబీ జమలయ్య, ఏపీ కౌలురైతుల సంఘం ప్రధానకార్యదర్శి, విజయవాడబీ శ్రీధర్ రెడ్డి కొండపల్లి, కిసాన్ మోర్చా తెలంగాణ అధ్యక్షుడు, దిల్లీ పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం లక్ష్యం

పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికి గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే అనూష పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు ఆల్ భాష పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, షేక్ రఫీ, షబ్బీర్, కరిముల్లా, పద్మనాభుని సత్యం రమణయ్య, పేర్నమిట్ట శీను మస్తాన్, రసూల్, చదలవాడ కొండయ్య చిలకపాటి మధుబాబు బెజవాడ ప్రసాద్, పోకూరి రాంబాబు, కూనం నరేంద్ర, కల్లూరి శైలజ, ముచ్చు శ్రీనివాసరావు, వడ్డెళ్ళ రవిచంద్ర, తలమంచి బ్రహ్మయ్య, చుండూరు శ్రీను, మేడ మల్లికార్జున, సవిడబోయిన వెంకటకృష్ణ షేక్ నజీర్, రూబీ, జియావుద్దీన్, ఖాదర్ బాషా, కాకుమాని ప్రవీణ్, చక్క కేశవ ముఖ్య నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## కర్ణాటకలో మళ్లీ 'కులగణన'

### సిద్దరామయ్య సంచలన ప్రకటన



**బెంగళూరు :** కర్ణాటకలో 'కులగణన'గా ప్రసిద్ధిగాంచిన రాష్ట్ర సామాజిక విద్యాసర్వేను చేపట్టనున్నట్లు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రకటించారు. 420 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ఈ సర్వేను జూన్ 12న కర్ణాటక మంత్రివర్గం ఆమోదించినట్లు తెలిపారు. సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 7 మధ్య సర్వే నిర్వహిస్తామన్న సీఎం పూర్తి శాస్త్రీయంగా దీన్ని పూర్తిచేస్తామని వివరించారు. సర్వేలో మొత్తం 60ప్రశ్నలు ఉంటాయన్న ముఖ్యమంత్రి 7 కోట్లమంది ప్రజల సామాజిక విద్యా పరిస్థితిని అంచనా వేసేందుకు ఇది తోడ్పడుతుందన్నారు. రాష్ట్ర వెనకబడిన వర్గాల కమిషన్ ఛైర్మన్ మధుసుదన్ నాయక్ నేతృత్వంలో సర్వే చేసి డిసెంబర్‌లోగా రిపోర్టును కమిషన్ ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉంది. దసరా సెలవుల సమయంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని లక్షా 75 వేలమంది ఉపాధ్యాయులు సర్వేలో పాల్గొంటారు. ఇందుకు 20 వేల రూపాయలను వారి ఇవ్వనున్నారు. సర్వేలో 325 కోట్లు ఇందుకే కేటాయించారు. 2015లో సోషల్ అండ్ ఎడ్యుకేషన్ సర్వే కోసం కర్ణాటక ప్రభుత్వం 165 కోట్లు ఖర్చుచేసింది. అయితే సర్వే అశాస్త్రీయంగా జరిగిందంటూ ఆధిపత్య వొక్కలిగలు, వీర శైవ లింగాయత్‌లు అభ్యంతరం వ్యక్తం చేశారు. కొత్త సర్వే కోసం డిమాండ్ చేయడంతో ఆ సర్వేను రద్దు చేశారు. తాజాగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ, ఇతర నేతల ఆదేశాలతో కొత్త సర్వే నిర్వహించేందుకు కర్ణాటక ప్రభుత్వం సిద్ధమైంది. రాజ్యాంగంలో పొందుపరచినట్లుగా, రాష్ట్రంలోని 7 కోట్ల మందికి సామాజిక న్యాయం చేయడానికి, ప్రతి కుటుంబానికి సమాన అవకాశాలను కల్పించడానికి ఈ సర్వే ఒక కీలకమైన అడుగు అని ఆయన చెప్పారు. అదేవిధంగా ఈ సర్వేలో పౌరులు పాల్గొనాలని, సర్వేయర్లు అడిగిన అన్ని ప్రశ్నలకు ప్రజలు నిజాయతీగా సమాధానం చెప్పాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

ప్రతి ఇంటికి విద్యుత్ మీటర్ నంబర్ ఉపయోగించి జియో-ట్యాగ్ చేస్తారు. వారికి ఒక ప్రత్యేక గృహ ఐడీ కేటాయిస్తారు. ఈ ప్రక్రియ ఇప్పటికే 1.55 లక్షల ఇళ్లకు పూర్తయింది. విద్యుత్ కనెక్షన్ లేని ఇళ్లను కూడా పూర్తిగా సర్వే చేస్తామని సిద్ధరామయ్య చెప్పారు. డేటా సేకరణ ప్రక్రియలో, రేషన్ కార్డులు, ఆధార్ వివరాలను మొబైల్ నంబర్లకు అనుసంధానిస్తారు.

## మధ్యాహ్న భోజనంపై విచారణ

**హెచ్ఎం కు సోకాజ్ నోటీస్.. ఎంఈఓ 2 రమణ**



**చీడికాడ, ప్రజలకి చేరువా ప్రతినిధి :** తాలింపు లేని చారు, గుడ్ల పులుసు విద్యార్థులు పెట్టిన సంఘటనపై మండల విద్యాశాఖ అధికారి 2 బి.వి.రమణ శుక్రవారం విచారణ నిర్వహించారు. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని గుంటి కొత్తూరు ప్రాథమిక పాఠశాలలో గురువారం సాంబారు, గుడ్ల కూర, అన్నం పెట్టాల్సి ఉండగా, తాలింపు లేని చారు, గుడ్ల పులుసు పెట్టిన విషయం విలేకరుల కంటపడగా విలేకరులు ఈ అంశంపై పత్రికల్లో కథనాలు ప్రచురితం చేశారు. ప్రజలకి చేరువ దినపత్రికలో అయ్యో ఇదేమి భోజనం అంటూ ప్రచురితమైన కథనానికి ఎంఈఓ స్పందించారు. శుక్రవారం పాఠశాలకు వెళ్లి విచారణ జరిపి ప్రధానోపాధ్యాయుడు పోతురాజుకు సోకాజ్ నోటీసు అందజేశారు. మరలా ఇటువంటి సంఘటనలో పునరావృత్తం అయితే నిర్వాహకులను మార్చడం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

### పొదిలి లాడ్జిలలో

## పట్టపగలు వ్యభిచారం

**వాట్సాప్‌లో మెసేజ్**

**సూచిన వెంటనే స్పందించిన ఎస్సై**

**వేమన లాడ్జిలలో తనిఖీ అనంతరం**

**వ్యభిచారం జరగడం లేదని ఎల్లడి**



**పొదిలి ప్రజలకు చేరువ ప్రతినిది**

పొదిలి లాడ్జీలలో పట్టగలే వ్యభిచారం జరుగుతుందని కొందరు వాట్సాప్ లలో మెసేజ్ చేశారు. ఆ మెసేజ్ కూడ లాడ్జిలలో అమ్మాయిలనుసూచినవారు వ్యభిచారం జరుగుతుందని పక్కాగా తెలిసినవారే మెసేజ్ చేశారానేది తెలుస్తుంది. ఈ మెసేజ్ సూచిన పొదిలి ఎస్సై వేమన విశ్వనాధపురంలోని డిపో ఎదురు మరియు ప్రక్కవీధిలో ఉన్న లాడ్జీలలో తన సిబ్బందితో తనిఖీ నిర్వహించారు. అనంతరం లాడ్జీలలో వ్యభిచారం జరగడంలేదని వివరణ ఇచ్చారు.అయితే ఆ లాడ్జిలలో సగం అధికారపార్టీ వారికీ చెందినవని అందుకే ఎస్సై అలా వివరణ ఇచ్చారనేది సమాచారం.నేటి సమాచారం వ్యభిచారం జరుగలేదనేది పోలీస్ విచారణలో నిజమైన కాకపోయినా పొదిలి లాడ్జిలల్లో వ్యభిచారం జరుగుతుంన్నమాట నిజం. పోలీసులు ఇప్పటికైనా ఆ లాడ్జీలపై నిఘాపెట్టాలని స్థానికులు కోరుతున్నారు.

### సీతారాం ఏచూరి జీవితం

## ప్రజలకోసమే అంకితం చేశారు

**సిపియం పట్టణ కార్యదర్శి పిసి కేశవరావు**



**కనిగిరి, ప్రజలకి చేరువ ప్రతినిధి**

కనిగిరి పట్టణంలోని సుందరయ్య భవనంలో శుక్రవారం సిపిఎం నాయకులు కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రధమ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం కనిగిరి పట్టణ కార్యదర్శి పిసి కేశవరావు, పార్టీ నాయకులు ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ సీతారాం ఏచూరి జీవితమంతా ప్రజల కోసం, సమాజ మార్పు కోసం అంకితం చేశారని పేర్కొన్నారు. వామపక్ష సిద్ధాంతాలపై ఆయన నమ్మకం, కృషి పార్టీకి దిశానిర్దేశ కమైందని గుర్తు చేశారు. సమానత్వం, న్యాయం, సామాజిక న్యాయ సమాజం నిర్మాణం కోసం ఆయన చేసిన పోరాటం సిపిఎం కార్యకర్తలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఏచూరి ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులు కట్టు బడి కృషి చేస్తాయని, ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వీ కాశయ్య, పి నరేంద్ర, నాగరాజు, టోపీవలి, శాంతి కుమారి, ఎం మాలకొండయ్య, మల్లేశ్వరి, బి ఆదిలక్ష్మి, రత్తమ్మ, పిచ్చయ్య, చంటి తదితరులు పాల్గొన్నారు.

### నిరుద్యోగుల ఆవేదన సదస్సును

## విజయవంతం చేయండి

**కనిగిరి, ప్రజలకు చేరువ ప్రతినిధి :** నిరుద్యోగ సమస్యలపై ఈ నెల 17న విజయవాడలో నిర్వహించనున్న "నిరుద్యోగుల ఆవేదన సదస్సు"ను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. ప్రభాకర్ యువతకు పిలుపునిచ్చారు. కనిగిరిలోని దర్శి చెంచయ్య భవనంలో సదస్సు గోడపత్రిక ఆవిష్కరణ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల హామీగా ప్రకటించిన రూ.3వేలు నిరుద్యోగ భృతిని వెంటనే విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అమరావతిని ఫ్రీ జోన్‌గా ప్రకటించి అన్ని ప్రాంతాల యువతకు సమానంగా అవకాశాలు కల్పించాలని, పరిశ్రమల్లో 70 శాతం స్థానిక ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న లెక్చరర్, టీచింగ్, నాన్‌టీచింగ్ ఉద్యోగాలతో పాటు లైబ్రరీ పోస్టులు, ఎస్సీ, ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలని సూచించారు. వాలంటీర్లకు విద్యార్హత



ఆధారంగా ప్రభుత్వ ఉద్యోగాల్లో అవకాశం కల్పించాలని, పేద నిరుద్యోగ యువతకు ఉచిత స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సుకు యువత, నిరుద్యోగులు పెద్ద ఎత్తున హాజరై తమ ఆశయాలను వ్యక్తపర్చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు పుట్ట సుబ్బారావు, మాచపల్లి పూర్ణచంద్ర రాజు, గులాబ్ హుస్సేన్, నజీముద్దీన్, మీరావాలి, పవన్ కళ్యాణ్, ఖాసిం పీరా తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల సాధనకై ఆదివాసీల ధర్నా




**చీడికాడ, ప్రజలకి చేరువ ప్రతినిధి :** గొలుగొండ తాశీల్దార్ పి. శ్రీనివాసరావు అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలనీ. రెవెన్యూ విజిలెన్స్ విభాగం ఆదేశాలను అమలుపర్చాలనీ ,విచారణ అధికారిని నియమించాలనీ. ఆదివాసీల సాగు భూములను కాపాడాలనీ కోరుతూ ఆదివాసీలు శుక్రవారం చీడికాడ శివాలయం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ధర్నా చేసి రెవెన్యూ సిబ్బందికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్, ఏపీ ఆదివాసి గిరిజన సంఘం నేత కే జనార్దన్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో 5 మండలాలలో ఏజెన్సీ ప్రాంతాన్ని ఆసుకొని ఆదివాసీలు జీవిస్తున్నారు. ఈ గ్రామాలలో భూములను స్థానిక ఆదివాసీలే తరతరాలుగా సాగుచేసుకొని జీవిస్తున్నారూ. భూమి రికార్డులపై అవగాహన లేని ఆదివాసీలు సాగుబడి నమోదు చేయించుకోలేకపోయారు. తెలిసిన రెవెన్యూ అధికారులు ఆపని చేయలేదు. కాని ఆదివాసీల సాగును గూర్చి అందరికీ తెలుసనీ,అనకాపల్లి జిల్లా పరిధిలో వున్న ఆదివాసీ గ్రామాలకు షెడ్యూల్డ్ ప్రాంతాల రక్షణ లేదు, భూములకు విలువ పెరిగిపోవడంతో భూమాఫియా రంగంలోకి దిగింది. కొందరు అవినీతిపరులైన రెవెన్యూ అధికారులకు భారీగా లంచాలు ఆశచూపి, వెబెండ్ రికార్డులో ఏకపక్షంగా మార్పులు చేయిస్తున్నారు. సాగు అనుభవంలో ఆదివాసీలు వున్న వాస్తవాన్ని తొక్కిపెట్టి,గ్రామ రెవెన్యూ అధికారి,రెవెన్యూ ఇన్స్పెక్టర్, సర్వేయర్లతో తప్పుడు రిపోర్టులు రాయిస్తారు. కంప్యూటరు ఆపరేటర్ని దగ్గర పెట్టుకొని ఆన్లైన్ రికార్డులు మార్చేస్తున్నారన్నారు. గొలుగొండ మండలం, పాతమల్లంపేట రెవెన్యూ గ్రామ పరిధిలో గదబ (పి వి టి జి) ఆదివాసీల సాగు అనుభవంలో వున్న 36 (23o13) ఎకరాలకు ఆన్లైన్ రికార్డు మార్చెసారు. సాగులో వున్న ఆదివాసీలకు ఎలాంటి నోటీసు ఇవ్వలేదు. ఒక కేసులో వీఆర్వో .తో తప్పుడు రిపోర్టు రాయించాడు. మరో కేసులో అసలు విఆర్ఓ ఆర్ ఐ ల రిపోర్టు లేకుండా మార్చేసారన్నారు.పాతమల్లంపేట శివారు బుడ్డపాడు గ్రామంలో 26 ఎకరాల భూమిలో కొండదొర ఆదివాసీలు సాగులో వుండగా రంగారెడ్డి జిల్లాకు చెందిన ఒక వ్యక్తి సాగులో వున్నట్లుగా దొంగ "పంచనామా" నివేదిక తయారు చేయించాడు. ఆవిధంగా కొన్ని నెలలు తేడాలోనే ఆదివాసీల సాగులో వున్న 62 ఎకరాల భూమికి ఎసరు పెట్టారన్నారు.

**రెవిన్యూ విజిలెన్స్ విభాగం ఆదేశాలు :** ఆదివాసీలు ఇచ్చిన వినతిపత్రాలపై రెవెన్యూ విజిలెన్స్ విభాగం, గిరిజన సంక్షేమ శాఖ, జాతీయ ఎస్ టి కమీషన్ విచారణ జరపమని ఆదేశాలు ఇచ్చారు. కాని నేటి వరకు ఎలాంటి విచారణ జరపలేదు.అల్లూరి సీతారామరాజు జిల్లా, అనంతగిరి మండల తహశీల్దార్పై విచారణ జరపమని ఆదేశాలు వచ్చిన వెంటనే అక్కడి జిల్లా కలెక్టర్ విచారణ అధికారిని నియమించారు. 28-4-2025న నర్సీపట్నంకు వచ్చిన జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లను పి.శ్రీనివాసరావు అక్రమాలపై సాక్ష్యపత్రాలతో ఆదివాసీలు ఫిర్యాదు చేసారు. జూలై 12లోగా విచారణ పూర్తి చేస్తామని చెప్పినా ఆ పని జరగలేదు. మరొక వైపున పి.శ్రీనివాసరావు ఆన్లైన్ రికార్డులో మార్పులు చేసుకుంటూ పోతున్నాడు. గత అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఇతనిని సస్పెండ్ చేసారు. కలెక్టరు మారిపోగానే మళ్ళీ "లైన్"లోకి వచ్చేసాడన్నారు. ఈ సమస్యపై 2025 సెప్టెంబర్ 4 నుండి,2025 సెప్టెంబర్ 15 వరకు మండలాల్లో జరిగే నిరసన కార్యక్రమాలలో ప్రజలు పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

**సెప్టెంబర్ 22 - ఛలో నర్సీపట్నం :** పి.శ్రీనివాసరావుపై వచ్చిన ఫిర్యాదులపై విచారణ అధికారిని నియమించాలని, నర్సీపట్నం రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆదివాసీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సెప్టెంబర్ 22, సోమవారం నర్సీపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు జరుగు ప్రదర్శనను జయప్రదం చేయాలనీ కోరారు.

### నమస్తే పథకం ద్వారా వేస్ట్ పెక్కర్ల

## జీవన ప్రమాణాల మెరుగుదలకు కృషి

**స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ కో- ఆర్డినేటర్అనిల్ కుమార్**

**కనిగిరి వేస్ట్ పిక్కర్ల నమోదు కార్యక్రమం ప్రారంభం**






**కనిగిరి, ప్రజలకి చేరువ ప్రతినిధి**

నమస్తే పథకం ద్వారా వేస్ట్ పెక్కర్ల జీవన ప్రమాణాల మెరుగుదలకు కృషి చేయడం జరుగుతుందని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ కో ఆర్డినేటర్ టి.అనిల్ కుమార్ అన్నారు. శుక్రవారం పురపాలక సంఘం కార్యాలయం నందు పురపాలక సంఘం ఆధ్వర్యంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ భాగస్వామ్యంతో చెత్త కాగితాలు ప్లాస్టిక్ డబ్బాలు సేకరించి జీవనం సాగించే కార్మికుల నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ యాక్షన్ ఫర్ మేకనైజ్డ్ శానిటేషన్ ఎకో సిస్టం (నమస్తే) పథకం లో భాగంగా వేస్ట్ పిక్కర్ల నమోదు ప్రక్రియ చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ పథకం ప్లాస్టిక్ వ్యర్థాలను వేరుకునేవారు, జుట్టు సేకరించేవారికి అనధికార పారిశుధ్య కార్మికులకు, వృత్తిపరమైన గుర్తింపు కార్డులు, సామాజిక భద్రత, ఆర్థిక అభివృద్ధి, ఆరోగ్య ప్రయోజనాలు, కల్పించుటకు తోడ్పడుతుందని, వృత్తికి ఉపయోగపడే పి.పి.ఈ కిట్ లు ఈ పథకం ద్వారా నమోదు చేసుకున్న వారికి అందజేయడం జరుగుతుందన్నారు. మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ కనిగిరి పురపాలక సంఘం పరిధిలో కాశిరెడ్డి కాలనీ, మంగళమాన్యం, బొగ్గులు గొంది కాలనీ, పాతురు తదితర ప్రాంతాలలో వందలాదిగా చెత్త కాగితాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, జుట్టు సేకరించే వారు ఉన్నట్లుగా గుర్తించామని వివరాలు నమోదు చేసి వారిని సామాజిక భద్రత పథకాలలో భాగస్వామ్యం చేయడం జరుగుతుందని, పట్టణంలోని ప్రతి ఒక్క వేస్ట్ పికర్, హెయిర్ పి కర్స్ నమస్తే కార్డులో ఉపయోగించుకోవాలని ఆయన తెలియజేశారు.

మునిసిపల్ కమీషనర్ పి. కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆధార్ లో లేని వేస్ట్ పిక్కర్లను గుర్తించి వారికి ఆధార్ కార్డులు తీయించడం జరుగుతుందని, జీరో బ్యాంక్ అకౌంట్ లో ఈ శ్రమ కార్డులు ఆయుష్మాన్ భారత్ కార్డులు ప్రతి ఒక్కరికి అందే విధంగా చూడడం ఈ పథకం యొక్క లక్ష్యం అని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలో చదివే వేస్ట్ పిక్కర్ ల పిల్లలకు ఈ పథకం ద్వారా ఆ పాఠశాలలో ఫీజులను చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరానికి దళిత బహుజన రిసోర్స్ సెంటర్ డిబిఆర్సీ రిసోర్స్ ఆర్గనైజేషన్ గా ఎంపిక అయి జిల్లాలో 7 పురపాలక సంఘం పరిధిలో ఈ కృషిలో నిమగ్నమైందని డిబి ఆర్సి రీజినల్ కో-కోఆర్డినేటర్ గార్ల కోటేశ్వరరావు తెలియజేశారు. 60 మందికి పైగా వేస్ట్ పిక్కర్లు,హెయిర్ పిక్కర్లు హాజరయ్యారని వారిలో అన్ని ఆధారాలు కలిగి ఉన్న వారిని నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్, గుడ్ హెల్ప్ డైరెక్టర్ రమేష్ బాబు, ఇండియా పోస్టల్ సిబ్బంది జి.ప్రజ్వల, సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు, స్వచ్ఛ కార్మికులు పాల్గొన్నారు.

### బుదాల వారి వివాహ మహోత్సవంలో పాల్గొన్న

## మాజి ఎమ్మెల్యే అన్నా



**పొదిలి ప్రజలకు చేరువ ప్రతినిధి**

కొనకనమిట్ల మండలం సిద్దవరం గ్రామంలో యస్సి పాలెం నందు బుదాల వారి వివాహ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే మార్కాపురం నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి అన్నా రాంబాబు నూతన వధు వరులను ఆశీర్వాదించారు. ఈయనకు అగ్రమా వైసీపీ నాయకులతోపాటు, వివాహం జరుపుకుంటున్న వారి కుటుంబ సభ్యులు ఘనంగా ఆహ్వానించారు.

### సీజనల్ వ్యాధుల పట్ల

## అప్రమత్తంగా ఉండాలి

**మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్**



**కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి**

సీజన్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి వాటిని దరిదాపులకు రాకుండా ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.శుక్రవారం కనిగిరి ప్రాంతంలోని శివ నగర్ కాలనీలో ఆరోగ్యం సిబ్బందితో కలిసి ఆయన పర్యటించి ఇంటి ఆవరణలో మొలిచిన పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రంగా ఉంచాలని ప్రజలకు సూచించారు. అలాగే ఇంట్లోని మొక్కలను పెంచే తొట్లలో నిలువ ఉన్న నీటిని శుభ్రం చేసుకొని ఉంచాలన్నారు. ఇంటి పరిసరాలలో ఎలాంటి చెత్తాచెదారం లేకుండా ఉంటే వ్యాధులను దూరమౌతామన్నారు. మురుగునీరు నిలువ ఉన్నట్లయితే ఆచోట్ల దోమలు చేరి వ్యాధులు ప్రభలే అవకాశం ఎంతైనా ఉందన్నారు.పిచ్చి మొక్కలను తొలగించి,తులసి మొక్కలను పెంచినట్లయితే దోమలను నివారించవచ్చని సూచించారు.ప్రస్తుతం వస్తున్న ఈ సీజన్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని ఇంటింటికి ఏఎన్ఎంతో పాటు ఆశ వర్కర్ల సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించా లని ఆరోగ్య సిబ్బందికి చూచించ్చారు.విష జ్వరాల పట్ల వ్యాధి బారిన పడిన వారికి తగిన మందులు ఇంజక్షన్లు ఇస్తూ మిగతా వారికి ఆరోగ్య సూత్రాలుపై అవగాహన కల్పించాలని ఆయన ఆరోగ్య సిబ్బందికి ఆదేశించ్చారు.ఈ కార్యక్రమం లో ఏ ఎన్ ఎం చంద్రకళ ఆశా కార్యకర్త రమాదేవి వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### పొదిలి మండలంలో

## నరేంద్ర మోడీ విజయోత్సవం

**పాలాభిషేకంతో ఘనంగా సత్కారం**




**పొదిలి ప్రజలకుచేరువప్రతినిధి**

పొదిలి మండలంలో భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ విజయాలను పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం చేసి విజయోత్సవం నిర్వహించారు. దేశ పరిపా లనలో నరేంద్ర మోడీ తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రజా సంక్షే మం కోసం అమలు చేస్తున్న పథకాలు, తాజాగా జీఎస్టీ తగ్గింపు వంటి కీలక చర్యలు దేశ ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తున్నాయని మండల బీజేపీ నాయకులు పేర్కొన్నారు. జిల్లా అధికార ప్రతినిధి శ్రీమతి బెల్లంకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత్ ప్రపంచ వేదికపై అగ్రస్థానంలో నిలుస్తోంది. అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ ప్రతిష్టను పెంచ డమే కాకుండా, దేశీయంగా కూడా సామాన్య ప్రజలకు ప్రయో జనం చేకూరే విధంగా పథకాలు అమలు చేస్తున్నారు. ముఖ్యంగా పేదల సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాలు, రైతులకు మద్దతు ధరల పెంపు, మహిళల సాధికారత కోసం అనేక నిర్ణ యాలు తీసుకున్నారు అని అన్నారు.వీరిశెట్టి కాలేజీ ప్రాంగణంలో జరిగినవి. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పలువురు ప్రజలు పాల్గొన్నారు.

## పార్టీ కోసం కష్టపడండి

**పార్టీ బలపడటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి**

**ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి**



**కనిగిరి, ప్రజలకి చేరువ ప్రతినిధి :** ఎమ్మెల్యే Dr, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి శుక్రవారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో టౌన్ కమిటీ, వార్డు కమిటీలు, అనుబంధ సంఘాలను ప్రకటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికి తప్పకుండా గుర్తింపు వస్తుందనీ. కష్టపడిన వారికి ఎప్పుడూ తగిన గౌరవం లభిస్తుందనీ. పార్టీ బలపడటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ.గ్రామ వార్డు స్థాయి నుంచి బలమైన పార్టీ నిర్మాణం ఉంటేనే రాష్ట్రవ్యాప్తంగా తెలుగు దేశం పార్టీ విజయ పథంలో దూసుకుపోతుందన్నారు.ఎమ్మెల్యే పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి వార్డులో నూతన కమిటీ క్రియాశీలకంగా పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, సీనియర్ నాయకులు , తెలుగు యువత, బిసి, ఎస్ సి, మైనారిటీ నాయకులు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.



### బీచ్‌లో తెలుగమ్మాయి

## వేరే లెవెల్ గ్లామర్ షో!

తెలుగమ్మాయి జ్ఞానేశ్వరి కంద్రేగుల గురించి అందరికీ తెలిసిందే. షార్ట్ ఫిల్మ్స్ చేసుకుంటూ తన కెరీర్‌ను స్టార్ట్ చేసిన ఆమె.. యాంకర్ ప్రదీప్ పెళ్లి చూపులు షోతో లైమ్ లైట్‌లోకి వచ్చింది అమ్మడు. సెన్సేషనల్ బ్యూటీగా మారిపోయింది. అప్పటి నుంచి వరుస ఆఫర్లు అందుకుని బిజీ బిజీగా గడుపుతోందనే చెప్పాలి. అయితే కెరీర్‌పరంగా ఎంత బిజీగా ఉన్నప్ప టికీ.. సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో సందడి చేస్తుంటుందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. ఫుల్ యాక్టివ్‌గా తన ఫాలోవర్స్‌ను భారీ పెంచు కుంటోంది బ్యూటీ. తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ విషయాతో పాటు గ్లామరస్ పిక్స్, వీడియోల ను ఫ్యాన్స్‌ను అలరిస్తోంది. కొంతకాలంగా అందాలను వేరే లెవెల్‌లో అందాలు ఆరబో స్తోంది. జ్ఞానేశ్వరి స్కిన్ షోకు కుర్రాళ్లంతా మైండ్ బ్లాక్ అవ్వడం ఖాయం. ఆమె పిక్స్.. ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గానే ఉంటాయి. దీంతో తన క్రేజ్ పెంచుకుంటూ నే ట్రెండింగ్‌లో ఉంటోంది అమ్మడు. తాజాగా అదిరిపోయే పిక్స్ ను షేర్ చేసింది జ్ఞానేశ్వరి కంద్రేగుల. ఫేమస్ టూరిస్ట్ స్పాట్ అయిన బీచ్ లో బోటు షికారు చేస్తూ కనిపించింది. గ్రీన్ కలర్ బికినీ వేసుకున్న అమ్మడు.. పోజ్ కేక పుట్టించేలా ఉంది. థైస్ అండ్ స్కిన్ షో అయితే మైండ్ బ్లాకే. ఎక్స్ప్రెషన్స్ కూడా ఓ రేంజ్ లో ఉన్నాయి. ప్రస్తుతం తెలుగమ్మాయి కొత్త పిక్స్ నెట్టింట ఫుల్ వైరల్ అవుతున్నాయి. అందరినీ అట్రాక్ట్ చేస్తున్నాయి. నెటిజన్లు కూడా పిక్స్ సూపర్ అని కామెంట్లు పెడుతున్నారు. లైకులు కొడుతూ కామెంట్ బాక్స్ నింపేస్తున్నారు. థైస్ షో అదిరి పోయిం దని చెబుతున్నారు. రోజు రోజుకు అమ్మడు గ్లామర్ గేట్లు ఎత్తేస్తున్నట్లు ఉందని చెబుతు న్నారు. ఏదేమైనా నెట్టింట సెన్సేషన్ క్రియేట్ చేస్తుందని అంటున్నారు. రీ షేర్ చేస్తూ పిక్స్‌ను ఇంకా వైరల్ చేస్తున్నారు.

## 8 కోట్లతో భారీ ఆఫీస్ స్పేస్ కొనుగోలు చేసిన సన్నీలియోన్



తనదైన అందం, నట ప్రతిభ, వేడెక్కించే నృత్య భంగిమలతో సన్నీలియోన్ బాలీవుడ్‌లో కొన్నేళ్ల పాటు తన హవా కొనసాగించింది. దీపం ఉండగానే అన్న చందంగా.. క్రేజ్ ఉన్నప్పుడే సొంత వ్యాపారాల్లోకి ప్రవేశించి అక్కడ భారీ పెట్టుబడులను పెట్టింది. ప్రస్తుతం సన్నీలియోన్ స్టార్ స్టక్ కంపెనీలు దినదినప్రవర్ధ మానంగా ఎదుగుతోంది. సన్నీలియోన్ కంపెనీ స్టార్ స్టక్ – సౌందర్య ఉత్పత్తులకు మార్కెట్లో మంచి గిరాకీ ఏర్పడింది. దీంతో భారీగా లాభాల్ని అందుకుంటోంది సన్నీ. అయితే అంతకంతకు విస్తరిస్తున్న తన వ్యాపార వాణిజ్య కార్యకలాపాల కోసం విశాలమైన ఆఫీస్ స్థలం అవసరం పడింది. దీంతో సన్నీలియోన్ ఏకంగా 8 కోట్ల పెట్టు బడితో ముంబైలోని ఓషివారా ప్రాంతంలో ఆఫీస్ స్థలాన్ని కొనుగో లు చేసిందని తెలుస్తోంది. ఈ కార్యాలయం వీర్ గ్రూప్ వాణిజ్య ప్రాజెక్ట్ అయిన వీర్ సిగ్నేచర్‌లో ఉంది. ఈ ప్రాపర్టీలో మూడు కార్ పార్కింగ్ స్థలాలు ఉన్నాయి. ఆనంద్ కమల్‌నాయన్ పండిట్, రూప ఆనంద్ పండిట్ యాజమాన్యంలోని ఐశ్వర్య ప్రాపర్టీ అండ్ ఎస్టేట్స్ నుండి ఆమె దానిని కొనుగోలు చేసింది. పండిట్ లు బాలీవుడ్ లో సినీనిర్మాతలుగాను ప్రసిద్ధి చెందారు. స్క్వేర్ యార్డ్స్ పత్రాల ప్రకారం.... కరెన్‌జిత్ కౌర్ వెబర్ అలియాస్ సన్నీ లియోన్ ముంబైలోని ఓషివారాలో రూ.8 కోట్లకు ఆఫీస్ స్థలాన్ని కొనుగోలు చేసిందని కన్ఫామ్ అయింది. లోఖండ్‌వాలా కాంప్లెక్స్ సమీపంలో ఇది ఉంది. ఓషివారా ప్రధాన రోడ్లు, ముంబై మెట్రోతో బాగా అనుసంధానమై ఉన్నందున అత్యధిక డిమాండ్ ఉన్న స్థలం ఇది. సన్నీ కొనుగోలు చేసిన కార్యాలయ స్థలం 176.98 చ. మీల(సుమారు 1,904.91 చ.అడుగులు) కార్పెట్ ఏరియా, 194.67 చదరపు మీ.ల (సు మారు 2,095 చ. అడుగులు) ఇన్ బిల్ట్ స్పేస్‌ని కలిగి ఉంది. ఆస్తిలో మూడు కార్ పార్కింగ్ స్థలాలు కూడా ఉన్నాయి. ఈ లావాదేవీలో రూ.35.01 లక్షల స్టాంప్ డ్యూటీ చెల్లింపు, రూ. 30,000 రిజిస్ట్రేషన్ ఛార్జీలు ఉన్నాయి. స్క్వేర్ యార్డ్స్ వివరాల ప్రకారం.. అమితాబ్ బచ్చన్, అజయ్ దేవ్‌గన్, కార్తీక్ ఆర్యన్, సారా అలీ ఖాన్ వంటి బాలీవుడ్ తారలు కూడా వీర్ సిగ్నేచర్‌లో ఆస్తులను కొనుగోలు చేసారు. నటి, వ్యవస్థాపకురాలు, మోడల్ అయిన సన్నీ లియోన్ తన సంపదల్ని రియల్ వెంచర్లలోను పెడుతోంది. జిస్మ్ 2, రాగిణి ఎంఎంఎస్ 2, ఏక్ పహేలి లీలా వంటి చిత్రాలతో బాలీవుడ్‌లో సన్నీలియోన్ సత్తా చాటింది. 2018లో తన కాస్మెటిక్ బ్రాండ్ స్టార్‌స్ట్రక్ బై సన్నీ లియోన్‌ను ప్రారంభించింది.



## వైభవి జోషి ఫ్యాషన్-ఫార్వర్డ్


వైభవి జోషి తన అద్భుతమైన నటనకు మరియు కాదనలేని ఆకర్షణకు పేరుగాంచిన వర్ధమాన తార. ఆమె వినోద పరిశ్రమలో ఆమె చేసిన పనికి మరింత ప్రసిద్ధి చెందిన ప్పటికీ, ఆమె ఫ్యాషన్-ఫార్వర్డ్ పర్సనాలిటీగా కూడా నిలు స్తుంది. ఆమె బోల్డ్ మరియు సొగసైన ఎంపికలతో తరచుగా తలలు తిప్పుకునేలా చేస్తుంది. నటిగా ఆమె బహుముఖ ప్రజ్ఞ ఆమెకు నమ్మకమైన అనుచరులను సంపాదించుకుంది మరి యు ఆమె సోషల్ మీడియా ఉనికి సాపేక్ష క్షణాలు, ఫ్యాషన్ ప్రేరణ మరియు వ్యక్తిగత అంతర్దృష్టుల మిశ్రమం. ఆమె కెమె రా ముందు ఉన్నా లేదా ఆమె వ్యక్తిగత శైలి యొక్క సంగ్రహావ లోకనాలను పంచుకున్నా, వైభవి యొక్క విశ్వాసం మరియు ప్రామాణికత ఎల్లప్పుడూ స్పష్టంగా కనిపిస్తాయి, వినోద ప్రపంచంలో ఆమెను రిఫ్రెష్ మరియు స్ఫూర్తినిచ్చే వ్యక్తిగా చేస్తాయి. ఆమె పరిశ్రమలో తన మార్గాన్ని చెక్కడం కొనసాగి స్తున్నందున, వైభవి జోషి భవిష్యత్తు చాలా ప్రకాశవంతంగా కనిపిస్తుంది. సరిహద్దులను ఉల్లంఘించడానికి, వ్యక్తిత్వాన్ని వ్యక్తీకరించడానికి మరియు ఆధునిక నక్షత్రం అంటే ఏమిటో పునర్నిర్వచించటానికి భయపడని వ్యక్తికి ఆమె సరైన ఉదాహరణ.

### బ్లాక్ డ్రెస్‌లో మీనాక్షి చౌదరి

## అందాల మాయ

సినీ సెలబ్రిటీలు కూడా కామెంట్స్ చేస్తూ మీనాక్షికి ఫుల్ మార్కులు వేస్తున్నారు. గ్లామరస్ లుక్‌లు ఆమెకు కొత్తకాదు కానీ, ఈసారి మాత్రం మీనాక్షి చౌదరి చూపిన అటిట్యూడ్ చూస్తే ఏవరికైనా వావ్ అనిపించకమానదు. బ్లాక్ షైనీ డ్రెస్‌లో ఆమె చేసిన ఫోటోషూట్ ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. కాస్త బోల్డ్‌గా కనిపించిన మీనాక్షి స్టైలింగ్‌లోని ఫినిషింగ్, హేర్ డూ, మేకప్ అన్నీ కూడా పర్ఫెక్ట్ అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఫ్రెంచ్ మ్యూజిక్‌కి స్టయిలిష్‌గా పోజులిచ్చిన ఈ ఫోటోలు యువతను ఆకర్షిస్తున్నాయి. మెడ దగ్గర నుండి స్లీవ్‌కు లూప్ లా డిజైన్ చేసిన డ్రెస్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రత్యేకంగా చెప్పాల్సిన విషయం ఏంటంటే, ఆమె కళ్ల లుక్స్. కెమెరాకి ఆమె ఇచ్చిన లుక్స్‌లో కనిపించిన కాన్ఫిడెన్స్, ఫెమినిన్ గ్రేస్ అన్నీ కలిసి ఫోటోషూట్‌ను లెవెల్ మీదకు తీసుకెళ్లాయి. అందుకే ఈ ఫోటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. సినీ సెలబ్రిటీలు కూడా కామెంట్స్ చేస్తూ మీనాక్షికి ఫుల్ మార్కులు వేస్తున్నారు. కేవలం ఫోటోలు మాత్రమే కాదు, మీనాక్షి చౌదరి కెరీర్ కూడా ఇంప్రెసివ్‌గా కొనసాగుతోంది. మిస్ ఇండియా రన్నరప్‌గా గుర్తింపు పొందిన ఆమె, తన సినీ ప్రస్థానాన్ని 'ఇచట వాహనములు నిలుపరాదు' అనే చిత్రంతో ప్రారంభించారు. ఆ తరువాత 'ఖిలాడి', 'హిట్ 2', 'గుంటూరు కారం' వంటి సినిమాల్లో గ్లామరస్ పాత్రలతో ఆకట్టుకున్నారు. ఆమెకి త్వరలో విడుదల కాబోయే సినిమాలు కూడా ఓ కీలకమైన మైలురాయిగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలు అమ్మడికి మంచి విజయాన్ని ఇచ్చాయి. గ్లామర్‌తో పాటు పెర్ఫార్మెన్స్ పరంగా కూడా మెప్పించే రోల్స్ కోసం ప్రయత్నిస్తున్న ఆమెకు ఇది కచ్చితంగా ప్లస్ అవుతుంది. ఈ తరహా ఫోటోషూట్లు ఆమెకు యూత్‌లో క్రేజ్ పెంచడమే కాకుండా, దర్శకుల దృష్టిని కూడా ఆకర్షిస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు.





## నేను సిగ్గు లేని ఆశావాదిని

అధిక బరువు తగ్గడం కోసం నటీమణులు పడే కష్టం అంతా ఇంతా కాదు. నిరంతరం జిమ్ముల్లో కసరత్తులు చేస్తున్నారు. తిండి కట్టేసి చాలా నియమనిష్ఠలతో ప్రయత్నిస్తున్నారు. ఒజెంపిక్ తీసుకుని బరువు తగ్గారని విమర్శల్ని ఎదుర్కొన్న కరణ్ జోహార్– బోనీకపూర్ ల జాబితాలో వీళ్లు లేరు. ఇప్పుడు ప్రముఖ హిందీ నటి విద్యాబాలన్ తన అధిక బరువు సమస్య గురించి, బరువు హెచ్చు తగ్గుల కారణంగా తాను ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి మాట్లాడారు. తాను ప్రతిసారీ బరువు తగ్గినా తిరిగి కొంతకాలానికి యథాతథ స్థితికి పెరగడంపై కలత చెందేదానిని అని విద్యాబాలన్ పేర్కొన్నారు. అయితే పెరిగిన బరువుతోనే నటిగా తన ప్రయత్నాలు తాను కొనసాగించానని, లీడ్ పాత్రల్లో కొనసాగానని విద్యా చెప్పారు. నేను సిగ్గు లేని ఆశావాదిని... నాకు చాలా ఆత్మవిశ్వాసం ఉంది. నేను వెనుకబడిపోకుండా నా గొప్పతనాన్ని నేను ప్రదర్శించాను! అని బాలన్ తెలిపారు. చుట్టూ ఉన్న జనాలు బరువు తగ్గాలని సూచించినా కానీ, నాలో ఏ తప్పు లేదని భావించానని విద్యా అన్నారు. నేను ఎప్పుడూ లీడ్ పాత్రలను వదిలిపెట్టలేదు.. నాలో అభద్రతా భావం లేనే లేదు! అని తన ఆత్మవిశ్వాసాన్ని వ్యక్తం చేసారు విద్యా బాలన్. జీవితాంతం సన్నగా ఉండటానికి ప్రయత్నించాను. కఠినమైన ఆహార, వ్యాయామ నియమాలు అనుసరించాను.. కొన్నిసార్లు బరువు తగ్గినా తిరిగి యథాస్థితికి వచ్చేదానిని అని తెలిపారు. ఆకు కూరలు, కూరగాయలు తిన్నాను. జీవితాంతం శాఖాహారిని. అయితే అన్ని కూరగాయలు అందరికీ సూట్ కావు. కొన్నిటిని ఎంపిక చేసుకుని తినాలని కూడా బాలన్ వెల్లడించారు. ఎన్టీఆర్ బయోపిక్ లో బసవతారకం పాత్రలో విద్యాబాలన్ నటించిన సంగతి తెలిసిందే. బాలీవుడ్ లో ఎన్నో క్లాసిక్ హిట్ చిత్రాల్లో నటించిన బాలన్, తెలుగమ్మాయి, పాపులర్ నటి సిల్కుస్మిత పాత్రలో నటించిన సంగతి తెలిసిందే. ది డర్టీ పిక్చర్ పేరుతో విడుదలైన ఈ చిత్రం 100 కోట్లు వసూలు చేసింది.

PRINTED,PUBLISHED AND OWNED BY NARALA MURALI PRINTED AT SUNDAY PRINTING PRESS, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. AND PUBLISHED FROM H NO. 5-212-4, KOTTURU , KANIGIRI, PRAKASAM, ANDHRA PRADESH - 523230 RNI NO : APTEL 2020/80178. CELL : +91 891 934 5606 EDITOR : KUMAR